కథ

# కాపులేని చెట్టు

వర్ధని ముభావన శివరామయ్యను బాధిస్తోంది.
తనంతట తానుగా కల్పించుకొని ఏదో ఒకటి మాట్లాడబోయినా
ముక్తసరిగా జవాబులిచ్చి తప్పుకుంటోందామె.
''ఎందుకలా వున్నావ్?'' అనడిగితే-
''ఎలా వున్నాను?'' అంటూ ఎదురు ప్రశ్న వేసి, ఏదో పని వున్నదానిలా
అక్కణ్ణుంచి జారుకుంటుంది.
''ఒంట్లోబాగోలేదా?'' అంటే, ''నాకేం రోగం?'' అంటుంది.

ముప్పయ్ అయిదేళ్ళ తమ దాంపత్యపు సాంగత్యంలో అలకలు, అభిప్రాయ భేదాలూ, సణుగుళ్ళూ, సర్దుబాటులూ కొత్తకాదు. అసలు అవేవీ లేకపోతే జీవితం నిస్సారమవుతుంది. ఉప్పులేని సముద్రంలా చప్పగా వుంటుంది. అయితే ఏ కలతలైనా కొంతవరకే మురిపెం. కొసవరకూ సాగదీస్తే పస వుండదు.

అసలు వర్ధని ఆదర్శ గృహిణి. వివాహమాడినప్పటి నుంచీ సంసారంలో చెలరేగిన ఎన్నో ఆటుపోట్లను చిరునవ్వుతో శాంతంగా అనుభవించింది. ఎన్నడూ భర్త మాటకు ఎదురుచెప్పి ఎరగదు. శివరామయ్యకు కూడా భార్యంటే ప్రేమేకాదు, గౌరవం కూడాను.

పురుషుడి కంటే స్త్రీలో మనో పరిపక్వత త్వరగా ఏర్పడడమేకాక, డిగ్రీ కూడా హెచ్చేనన్నది అతని అభిప్రాయం.

అందుకే ఎప్పుడూ భార్య ఆలోచనలకే ప్రాముఖ్యత నిచ్చాడతను. ఆమె తెలివితేటల మూలంగానే సంసారం అభివృద్ధి చెందిందన్న సత్యాన్ని బాహాటంగానే అంగీకరిస్తాడు.

వర్ధని కూడా ఏనాడైనా భర్తకు సలహాలు ఇచ్చిందే గాని, అతని ఇష్టానికి వ్యతిరేకంగా వాటిని పాటించి తీరాలని ఎన్నడూ వత్తిడి చేయలేదు. పైపెచ్చు, ''ఇది నా బుద్ధికి తోచిన ఆలోచన. నాలుగు గోడలు దాటని నాకంటే, నిత్యమూ బయటి ప్రపంచంలో మెలిగే మీకే బాగా తెలుస్తాయి బాగోగులు'' అనేది. చివరికి ఇద్దరూ కూలంకషంగా చర్చించుకొనే జీవితంలోని ముఖ్యమైన నిర్ణయాలను తీసుకునేవారు.

'అటువంటి వర్ధని ఇప్పుడు ఇలా ఎందుకు ప్రవర్తిస్తోంది? తన మనసును అర్థం చేసుకోదేం?' ప్రశ్న ప్రశ్నలు శివరామయ్య మదిని కలచివేశాయి. అంటే అవి జవాబులేని ప్రశ్నలు కావు.

అనేళ్ళూ వర్ధని అర్ధాంగిగా సలహాలు ఇచ్చేది. తప్పుకుపోయేది. కాని, ఇప్పుడు తనపైన మౌనపోరాటం సాగిస్తున్నది వర్ధనిలోని 'అమ్మ'! మాతృహృదయం!!

ఆ నెల్లాళ్ళ నుంచీ జరుగుతూన్న సంఘటనలు మెదడులో మెదిలాయి. శివరామయ్యకు...

నలభై ఏళ్ళ మెరిటోరియస్ సర్వీస్ అనంతరం కొంతకాలం క్రితమే ప్రభుత్వోద్యోగం నుంచి రిటైరయ్యాడు తాను. రిటైర్‌మెంట్ బెనిఫిట్సు బాగానే వచ్చాయి. భార్య సంప్రదింపుతోటే పది లక్షలు పెట్టి చక్కటి యిల్లొకటి కొన్నాడు. ఇల్లు పాతదే అయినా పెద్దగా బావుంది. వెనుక అందమైన తోట, చెట్లూ, వర్ధనికి కూడా నచ్చిందది.

ఫ్యామిలీ కమిట్‌మెంట్స్ కూడా పెద్దగా లేవు తమకు. కూతురూ, కొడుకూను. కూతురికి పెళ్ళయి అత్తవారింటికి వెళ్ళిపోయింది. తన బ్రతుకు తాను బ్రతుకుతోంది. కొడుకు రెండేళ్ళుగా ఓ ప్రయివేటు కంపెనీలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్నాడు. రేపోమాపో అతనిక్కూడా వివాహమయిపోతుంది. ఆ తరువాత తమకంటూ బాధ్యతలేవీ మిగలవనే చెప్పాలి.

చిన్న ఉద్యోగంతో ప్రారంభించి కష్టపడి అంచెలంచెలుగా కెరీర్‌గ్రాఫ్‌లో పైకెక్కాడు శివరామయ్య. ఉన్నంతలో గుట్టుగా గడుపుకుంటూ జాగ్రత్తగా జీవితాన్ని లాక్కొచ్చాడు. అందుకు వర్ధని సహకారమూ, సమర్థతా ముఖ్య కారణాలన్న విషయం అతను మరచిపోలేడు. బంధువులలో, స్నేహితులలో 'ఆదర్శ దంపతులు' అని పేరు తెచ్చుకున్నారు.

అటువంటిది ఇన్నాళ్ళకు తాను రిటైరయిన అనంతరం భార్య పట్టుదలతో తనను సాధించాలనుకోవడం శివరామయ్యను మిక్కిలి వేధిస్తోంది. ఆమెలోని 'తల్లి' 'భార్య' నోరునొక్కి భర్తమీద తిరుగుబాటు చేసింది.

ఆరోజు-

ఇంటి కొనుగోలుకు అడ్వాన్సు ఇచ్చిన రాత్రి-

ఆనందంతో తన మనసు పురివిప్పుకొని పరవశంతో ఆడుతున్న వేళ-పక్కలో పడుకుని వర్ధని చేసిన ప్రతిపాదన శివరామయ్యను చకితుణ్ణి చేసింది.

అతను తెల్లబోయి చూస్తే ''ఔనండీ! ఇంటిని అబ్బాయి పేర రాయించండి'' అంది వర్ధని భర్త గుండెలపైన ప్రేమగా చేత్తో రాస్తూ.

''ఎందుకు, వర్ధనీ?'' అనడిగాడు శాంతంగానే.

''అది ఎలాగూ వాడికి చెందవలసిందే గదా! ఏకంగా ఇప్పుడే వాడి పేరుతో రిజిస్టర్ చేయించేస్తే బావుంటుందని నా ఆలోచన'' అంది.

''నా రిటైర్మెంటు బెనిఫిట్సుతో కొంటున్న ఇల్లు. నా పేరున వుండడం సమంజసం. నువ్వన్నట్టు మన తదనంతరం అది వాడికే చెందుతుంది కదా!'' భార్య ఉద్దేశ్యం బోధపడలేదతనికి.

''అది కాదండీ మనం వుండగానే మన చేతుల మీదుగా వాడికి ఇల్లు రాసిస్తే...''

హఠాత్తుగా ఏదో అనుమానం కలిగింది శివరామయ్యకు. భార్య మాటకు మధ్యలోనే అడ్డు వస్తూ ''మన కేశవ అభిప్రాయమా అది?'' అనడిగాడు సూటిగా.

''కాదు, కాదు అసలు ఈ విషయాలేవీ అబ్బాయి ఎప్పుడూ ప్రస్తావించనేలేదు. నాకు పుట్టిన ఆలోచనే ఇది'' అందామె కంగారుగా.

'అంతవరకూ నయమే!' అనుకుని తేలికగా వూపిరి పీల్చుకున్నాడు శివరామయ్య. భార్యతో అనునయంగా అన్నాడు-

''చూడు వర్ధనీ! ఈ సలహా వెనుక నీ మనసులో వున్న వుద్దేశ్యమేమిటో నాకు తెలియదు. కొడుకుమీది ప్రేమో, మరేదైనా సెంటిమెంటో నీకే తెలియాలి. సంతానం మీద ప్రేమ తండ్రి కంటే తల్లికే ఎక్కువ వుంటుందంటే వొప్పుకుంటాను. కాని, ఆ ప్రేమకూ కొన్ని హద్దులు వుండాలి. నేను సర్వీసులోంచి రిటైరయ్యానే గాని, జీవితం ఇంకా కొంత మిగిలి వుంది కదా? 'జాతస్య మరణం ధ్రువం' అన్నది అందరూ ఎరిగినదే అయినా, ఎవరు ముందు, ఎవరు వెనుక అన్నది ఎవరికీ తెలియదు. ఒకవేళ నేనే ముందయిన రోజున...''

మాట పూర్తి కాకుండా భర్త నోరు చేత్తో మూసేసింది వర్ధని కంగారుగా. తొట్రుపాటుతో మెళ్లోని తాళిబొట్టును తీసి కళ్ళద్దుకుంది.


''అపరాత్రివేళ ఇలాంటి అశుభపు పలుకులు వినడానికేనా ఆ వూసెత్తాను!'' అంది బాధపడుతూ.

''పిచ్చిదానా! మనం అనుకున్నంతలోనే అన్నీ జరిగిపోతే ఇక జీవితంలో థ్రిల్ ఎక్కడుంది?'' సాదరంగా భార్య వీపు నిమురుతూ అన్నాడతను.

''ఈరోజుల్లో కడుపులోని బిడ్డ ఆడా, మగా అన్న విషయమైనా చెప్పగలంగాని, మనిషి బుద్ధి ఎప్పుడు ఎలా మారుతుందో చెప్పగల సైన్సు ఇంకా ఉద్భవించలేదు. ఉన్నవన్నీ పిల్లలకు పంచేసి, వున్నన్నాళ్ళూ నిరాధారంగా ఒకరి పంచన బ్రతుకుతున్నామన్న భావనకు గురయ్యే పరిస్థితి కోరి కల్పించుకోవడం మూర్ఖత్వమే అవుతుంది...''

''మన కేశవ అందరిలాంటి వాడూ కాదండీ'' అందామె.

అతను నవ్వి, ''నీ కొడుకు కాకపోవచ్చును. కాని, రాబోయే కోడలు కావచ్చును కదా! ఆడవాళ్ళంతా వర్ధ



నిలే కానక్క
రలేదు గదా!''
అన్నాడు.

''కేశవ మన బిడ్డ. వాణ్ణి అను
మానించడం మన పెంపకాన్ని మనం
అవమానించుకోవడమే!'' అంది వర్ధని
కించిత్తు నిష్ఠూరంగా.

''పరిస్థితులు ఎప్పుడెలా మారతాయో ఎవరూ
వూహించలేరు వర్ధనీ! ఏ మనిషీ స్వతహాగా  ష్టవాడు
కాడు. పరిస్థితుల ప్రభావమే ప్రతి వ్యక్తినీ ఆ  రీతు
లలో మలుస్తుంది'' అన్నాడు శివరామయ్య  విన్నగా
నిట్టూర్చుతూ.

''నువ్వేమైనా చెప్పు మనం బ్రతికున్నంత  లమూ
మనదంటూ ఏదో ఒక ఆధారం వుండడం  సరం.
ఏమీ లేని నాడు కన్నకొడుకైనా సరే తల్లి  డ్రులు
భారం అనుకునే రోజులివి. ఎవరి జాగ్రత్త  వారు
వుండడం అవసరం''

వర్ధని అప్పటికి మరి మాట్లాడలేదు.

ఆ తరువాత వారం రోజులపాటు వరు  అదే
ప్రస్తావన మార్చిమార్చి తెచ్చింది. భర్త అపోహ  పోగొ
ట్టాలనీ, ఆలోచనా సరళిని మార్చాలనీ ఎంతో  య
త్నించింది. విఫలు
రాలయింది. భర్త నిర్ణయానికి తిరుగులే
దని గ్రహించడంతో 'మౌనపోరాటం' ఆరం
భించింది. తన పెంపకంలో పెరిగిన పిల్లాణ్ణి భర్త
లోకంలోని అందరు పిల్లల్లాగే జమకట్టి స్థిరాస్థి కొడుక్కే
దక్కుతుందన్నది తనకూ తెలుసును. కాని అదేదో తమ
హస్తాల మీదుగా అందివ్వాలన్న అభిలాష, పిచ్చికో
ర్కెనూ ఆమెవి.

శివరామయ్యకు తెలుసు 'తల్లి' మనసు ముందు
'పెళ్ళాం' ఎప్పుడూ వోడిపోతుందన్న సత్యం! లేకుంటే
తన ఆలోచనలకు ఎంతో విలువిచ్చే వర్ధని ఆ విషయం
పైన
అంతటి పట్టుప
ట్టడం అసంభవం...
భార్యాభర్తలలో
ఎవరో ఒకరు సర్దుకుపో
వాలి. పట్టూ విడుపూ
ఇద్దరికీ వుండాలి. ఆమె
అంతగా కోరుకుంటున్న
దాన్ని తాను మరీ
మూర్ఖంగా త్రోసిపుచ్చడం
సమంజసం కాదేమోనని
పించింది అతనికి.

''సరే వర్ధనీ! నీ కోరిక మాత్రం ఎందుకు కాదనాలి?
ఇందులోని మంచి చెడ్డలు కాలమే నిర్ణయిస్తుంది.
ఇంటిని కేశవ పేరునే రాయిస్తానులే'' అన్నాడు శివరా
మయ్య స్టాంపు పేపర్లు కొనడానికి వెళ్తూ.

వర్ధని వదనం వేయి క్రొవ్వొత్తుల కాంతితో వెలిగిపో
యింది. భర్త పలుకులు వినగానే ఆమె పెదవులపైన

**తిరుమలశ్రీ**

# మానసిక ఒత్తిడికి ఆ డాక్టరుగారు దూరం

"నాకు ధన వ్యామోహం, కీర్తి కండూతి రెండూ లేవు. ఉన్నదాంతో సంతృప్తి చెందుతాను. సంతోషంగా జీవించాలన్నదే నా ధ్యేయం. ఒత్తిడి అన్నది నా డిక్షనరీలోనే లేదు" – గర్వంగా చెబుతున్న పలాష్ సేన్ గురించి తెలుసుకోవలసిన అవసరం ఉంది. ఈ 33 ఏళ్ల బొంబాయి డాక్టర్ దినచర్య ఆసక్తికరంగా ఉంటుంది. రోజూ ఉదయం నాలుగు గంటల పాటు ఆయన ప్రయివేటు ప్రాక్టీస్ చేస్తారు. మధ్యాహ్న సమయంలో మ్యూజిక్-రాత్రి పూట గంటసేపు టెన్నిస్ ఆడతారు. సాయంత్రం జిమ్‌కు వెళ్లటం ఒక అలవాటుగా మా...కున్నారు. ఇక మిగిలిన అరు గం...ల్లో మంచి భర్తగా, మంచి తం...గా, మంచి కొడుకుగా వ్యవహ రిం...నికి ఆయన ప్రయత్నిస్తారు. ...ఐదేళ్ల బాబుతో ఆడుకోవ టం... నాకు ఎంత సరదా కనిపి స్తుం...– మా అమ్మ వంట తిన టం... కూడా అంతే ఆనందం ఉం...' అని చెబుతారు. "గంటలు గం...ు డబ్బు సంపాదనలో కొట్టు కుపో...డం, మానసిక అశాంతికి లోను కావటం నాకు నచ్చని వ్యవహారం" అంటారు.

"సెయింట్ కొలంబియా హైస్కూలులోనూ, యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లోనూ పరీక్షలు రాస్తున్న సమయంలోనే బోలెడు ఒత్తిడికి గురయ్యాను. ఆ తర్వాత నుంచి ఒత్తిడి అన్నమాటే లేదు" అంటూ ఆయన చెప్పుకొస్తారు. ఏమిటి విజయరహస్యం?

"డబ్బు సంపాదించాలన్నా, పేరు తెచ్చుకోవాలన్నా, ...నాలతో కలవాలి. ఈ రెండూ నాకు ఇష్టం లేదు. నా వృత్తిని, నా జీవన విధానాన్ని నేను ప్రేమిస్తాను" అంటారు.

ఈ ఫిలాసఫీ నిజంగా అభినందించదగింది. ఒత్తిడికి దూరమయ్యే మార్గాల గురించి చెబుతారా అని ఆయన్ని కోరితే–

"మంచి భోజనం-తగినంత నిద్ర, వృత్తిని ప్రేమించటం" అని నవ్వేస్తారు.

మెడిటేషన్ అనేది-బలహీన మనస్కులకి మాత్రమే అన్న ఆయన అభిప్రాయాన్ని మాత్రం అందరూ ఏకీభవించకపోవచ్చు.

–పల్లవి

చిరునవ్వు వెలిసింది.

"ఉండండి, ఎదురొస్తాను" అంటూ, మ... బొట్టు సరిగా వుందో లేదో ఓసారి అద్దంలో చూసు...ని, కొంగు భుజం నిండుగా కప్పుకుని గబగబా ...కు ఎదురు వెళ్లింది.

★★★

కొత్త ఇంట్లో చిన్న చిన్న పనులు దగ్గరుండి చే...స్తున్నారు వర్ధనీ, కొడుకు కేశవానూ. ఇంటి వెనుక తోట ...శాలంగా వుంది. అందులో రకరకాల చెట్లు, పూ...ల ...క్కలూ వున్నాయి. వాటిలో పెద్ద చింతచెట్టు ఒ...పి. కొమ్మలు బాగా విస్తరించి ఆ ప్రాంతమంతా పందిరి ...సి ట్లుంది. దాన్ని రకరకాల పక్షులెన్నో ఆశ్రయం చే...కున్నాయి. వాటి గోలతో సందడిగా వుంది.

ఏపుగా ఎదిగి, ఏళ్ళ తరబడి మోపుగా కాయ...లు కాసిన ఆ చింతచెట్టు ఇప్పుడు వట్టిపోయిందనీ, వ...డే ళ్ళుగా కాపులేదనీ ఆలకించిన కేశవ దాన్ని కొట్టి వేయాలని నిశ్చయించుకున్నాడు.

"యాభై, అరవై ఏళ్ళుగా ఇక్కడుంది ఈ చె...ట్టు. ఏటేటా ఎంతో కాయకాసింది. ఎందరి అవసరా...లో కాసింది. ఏ.కారణంగానో ఈమధ్య కాపు కాయ...ం మానేసింది. అయినా చక్కటి నీడనిస్తోంది. రోహిణీ కార్తెలో సయితం ఈ చెట్టు నీడన కూర్చుంటే ఎయిర్ కండిషన్డ్ హాల్లో ఉన్నట్టే ఉంటుంది. దీన్ని కొట్టించడం మంచిది కాదు" అన్నాడు పక్కింటి ఆసామి కేశవతో.

కేశవ నవ్వి, "ఎప్పుడో బాగా కాపుకాసి వుండొచ్చును ఈ చెట్టు. కాని, ఇప్పుడు వట్టిపోయి ఎందుకూ పనికి రానిదయిపోయింది గదా! దీని మీద ఇంకా మట్టి, నీరు వృధా చేయడం తెలివితక్కువతనం. ప్రస్తుతం ఎందుకూ కొరగాని ఈ ముసలిచెట్టును పెంచడం పరమ దండగ. తాజా చెట్లను నాటుకోవచ్చును" అని జవాబిచ్చాడు.

పక్కింటతను అప్పటికీ ఆగలేక "ఇన్నేళ్ళుగా ఫలసారం అందించిన ఈ చెట్టు ఇప్పుడు ముసలిదయిపోయిందనీ, ఇక కాపుకాయదనీ నిర్దాక్షిణ్యంగా నరికేసేయడం...నాకెందుకో సబబుగా అనిపించడంలేదు. పైగా మనుషులకేకాక, ఎన్నో పక్షులకు నీడనిస్తున్న ఈ వృక్షాన్ని పెకలించడం పాపం కూడానేమో! ఆలోచించు బాబూ!" అన్నాడు.

"అర్థంలేని సెంటిమెంట్సుకి పోతే బ్రతకడం కష్టం మాస్టారూ! మనకు వుపయోగపడని ఏ వస్తువునైనా వదిలించుకోవడం వుత్తమం అన్నది నా సిద్ధాంతం" అని కేశవ ఖచ్చితంగా అనడంతో మారు మాటాడలేక పోయాడతను.

చావిట్లోంచి వారి సంభాషణను ఆలకిస్తూనే వుంది వర్ధని. కొడుకు పలుకులకు నిశ్చేష్టురాలయిందామె.

అప్పుడే బయట నుంచి వచ్చిన శివరామయ్య, "అదేమిటి వర్ధనీ! కొండపల్లి బొమ్మలాగ అలా కదలకుండా వుండిపోయావేమిటి?" అని పలకరించడంతో తేరుకుని, "వచ్చారా?" అంది.

"వూ. ఇవిగో స్టాంప్ పేపర్స్. నీ ముద్దుల కొడుకు పేరుతోనే తీసుకున్నాను. రేపుమంచి రోజుకదా, రాతకోతలు చేయించేద్దాం" అన్నాడు అతను సంచిలోంచి కాగితాలు తీసి చూపిస్తూ.

అయితే –

"ఏమండీ! ఇంటిని మీ పేరిటే రాయించండి. వెంటనే ఈ కాగితాలను మార్పించుకురండి" అంటూన్న భార్యవంక తెల్లబోయి చూశాడు శివరామయ్య.

★

